ఎంబీఏ (ఈవినింగ్) పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ (ఈవినింగ్) పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్) అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 12వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac. inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్ఎం అండ్‌సీటీ, బీసీటీఅండ్‌సీఏ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 8 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. ఓయూ దూరవిద్యా కేంద్రమైన పీజీఆర్ఆర్‌సీడీఈ ద్వారా అందించే ఎంసీఏ పరీక్షలను ఈ నెల 18 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

డీడీఎంఎస్ లిటరసీ హౌస్‌లో వివిధ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 3: ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) లిటరసీ హౌస్‌లో వివిధ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. న్యూ డ్రెసెస్ విత్ ఓల్డ్ శారీస్, కస్టమైజ్‌డ్ పేపర్ బ్యాగ్ మేకింగ్ విభాగాలలో మహిళలకు ప్రత్యేక వర్క్‌షాప్‌లను నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికెట్ కోర్సులైన ఎంఎస్ ఆఫీస్ – ఇంటర్నెట్, ట్యాలీ ప్రైమ్, బ్యూటీషియన్ ఇతర కోర్సులైన సీ లాంగ్వేజ్, హెచ్‌టీఎంఎల్ లాంగ్వేజ్, టైలరింగ్, డిజైనర్ బ్లౌజెస్, డ్రెస్ డిజైనింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, మగ్గం వర్క్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, మెహందీ డిజైనింగ్, హెయిర్ స్టైలిస్ట్ తదితర కోర్సులను అందిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8498080599, 9951210441, 7013457432 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆర్మీ స్థలంలో రాకపోకలకు అనుమతి

బండ్లగూడ, జనవరి 3: బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే రహదారి స్థలం ఆర్మీకి సంబంధించినది కావడంతో బుధవారం ఆర్మీ అధికారులు మూసి వేసేందుకు సన్నాహాలు చేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు కమిషనర్ శరత్ చంద్ర దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఆయన స్థానికులతో కలిసి ఆర్మీ అధికారులతో మాట్లాడి కొంత కాలం బైరాగిగూడ నుంచి నార్సింగికి రాకపోకలకు అనుమతించేందుకు చర్యలు తీసుకున్నారు. కార్పొరేటర్ చంద్రశేఖర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

హామీలు అమలు చేయాలి: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, జనవరి 3: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కోరారు. బుధవారం శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్విరాజు, వైస్ ఎంపీపీ నీలం నాయక్, సర్పంచ్ లక్పనసింహారెడ్డి, ఎంపీడీవో వసంతలక్ష్మి, ఎంపీవో ఉష, మండల అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి, నీరటి రాజు ముదిరాజ్, మోహన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సతీశ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దండుఇస్తారి, రాంగోపాల్, నాయకులు మైలారం భిక్షపతి, శ్రీనివాస్, నీరటి శేఖర్‌తో పాటు పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

మలక్‌పేట, జనవరి 3: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల సూచించారు. బుధవారం పాత మలక్‌పేట డివిజన్‌లోని అజ్జల్‌నగర్‌లోని సాలార్ యే మిల్లత్ కమ్యూనిటీ హాల్, శంకర్‌నగర్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, సాలార్ యే మిల్లత్ కమ్యూనిటీ హాల్, ప్రిన్స్ బాడీగార్డ్ లేన్లలో కొనసాగుతున్న ప్రజా పాలన కేంద్రాలను సందర్శించి.. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలను పరిశీలించారు.

ప్రజా సంక్షేమ పథకాలను స్వాగతిస్తాం

బండ్లగూడ, జనవరి 3: ప్రభుత్వ పథకాలు పొందేందుకు పేదలు దరఖాస్తు చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ తెలిపారు. మాన్‌సాన్‌పల్లి కాలనీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీలతాసురేశ్‌గౌడ్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, డీఈఈ యాదయ్య, మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, మోప్మ అధికారిని శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కౌంటర్ల పరిశీలన

సైదాబాద్, జనవరి 3: ప్రజా పాలనలో భాగంగా ఐదు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణకు సైదాబాద్ మాదవనగర్ కాలనీ సామాజిక భవనంలో ఏర్పాటుచేసి కౌంటర్లను బుధవారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ సందర్శించారు.

బాలుర సదనాల్లో వసతులు భేష్

జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయానీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ మిర్జా బేగ్

సైదాబాద్, జనవరి 3: బాలుర సదనాల్లో చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి సయానీ తెలిపారు. బుధవారం సైదాబాద్‌లోని జువైనల్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ కార్యాలయం ఆవరణలోని వీధి బాలురుల సదనం, బాలుర పరిశీలన సదనం (అబ్జర్వేషన్ ఫర్ బాయ్స్ హోం), నిబోలిఅడ్డా జువైనల్ గ్లర్స్ హోంలను సందర్శించి చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను, చిన్నారుల జీవన స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా బాలుర సదనాలను సందర్శించటం జరుగుతుందని, బాలుర సదనాల్లో చిన్నారులకు విద్య, వైద్యం, వసతి ఇతర అంశాల్లో అందిస్తున్న విధానం చాలా చక్కగా ఉందన్నారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది అంకితభావంతో ప్రతి ఒక్కరిపై వ్యక్తిగత ఆసక్తిని చూపిస్తూ తమ సొంత పిల్లలుగా భావించి వారికి అందిస్తున్న సేవలు సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. చిన్నారులకు మరిన్ని వసతులను కల్పించే విధంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లి నివేదికను అందజేస్తానని తెలిపారు. జువైనల్ కరెక్షనల్ సర్వీసెస్ అధికారులు గోపికుమార్, బాలుర సదనం పర్యవేక్షణాధికారులు నాగేశ్వర్‌రావు, నవీన్‌కుమార్, రవికుమార్, చార్వక్ పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలేకు నివాళి

మణికొండ, జనవరి 3: విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివినప్పుడు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. మణికొండ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు బలం ఉండేందుకు పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులకు అల్పాహారాన్ని, కావాల్సిన సదుపాయాలను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు బుదోళ్లు శ్రీరాములు, కౌన్సిలర్ వసంత్‌చౌహాన్, నాయకులు ఏర్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణికాలనీలో..

సైదాబాద్, జనవరి 3: సింగరేణికాలనీలో సీపీఐ పార్టీ డివిజన్ కార్యదర్శి షేక్ మహమూద్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సీపీఐ సహాయ కార్యదర్శి నాయకులు కమతం యాదగిరి, ఆర్. శంకర్ నాయక్‌లు పూలమాల నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సైదాబాద్ మండల నాయకులు షేక్ మహమూద్, రాజునాయక్, అంజయ్య, సక్రీబాయి, అమీనా, దశరథ్ నాయక్, పాండు నాయక్, ఫెరోజ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ఏక్తా జనశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

చాదర్‌ఘాట్, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతిని ఏక్తా జనశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఫౌండేషన్ అధ్యక్షుడు రాజేశ్ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐలేశ్, యాదమ్మ, సిద్ధార్థ, అహ్మద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో..

బండ్లగూడ, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతిని శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ పాల్గొన్ని అమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహచారి, రాజమహేందర్‌రెడ్డి, వీరమని, కవిత, రూపాదేవి, విక్రమ్‌రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి దంపతులు – మణికొండ, జనవరి 3

చెవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు ధర్మరెడ్డి, రాపోలు సత్తయ్య, చలసాని విష్ణుమూర్తి తదితరులు – బండ్లగూడ, జనవరి 3

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ – బండ్లగూడ, జనవరి 5

మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, బీఆర్ఎస్ పార్టీ పాతబస్తీ ఇన్‌చార్జి అజం అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్‌రెడ్డి – సైదాబాద్, జనవరి 3

రాష్ట్ర రవాణ, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ మలక్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి షేక్ అక్బర్.

– చాదర్‌ఘాట్, జనవరి 3

37వ తిరుప్పావై ధనుర్మాస తిరు నక్షత్రోత్సవాల్లో భాగంగా మూసారాంబాగ్‌లోని ఆండాళ్ నిలయంలో గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హారతి, మంగళ శాసనాలు, ప్రసాద వితరణ అనంతరం గోదాదేవికి పసుపు, కుంకుమ, గాజులు, తాంబూలాలు అర్పించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి అలంకరించిన పసుపు, కుంకుమ, గాజులు, తాంబూలాల స్వీకరించారు.

– మలక్‌పేట, జనవరి 3